AMARA RAJA
Gotta be a better way

August 16, 2021

National Stock Exchange of India Limited	BSE Limited
"Exchange Plaza"	Corporate Relations Department
Bandra – Kurla Complex	Phiroze Jeejeebhoy Towers
Bandra East	Dalal Street, Fort
Mumbai – 400 051	Mumbai – 400 001
NSE Symbol: AMARAJABAT	**BSE SCRIP CODE: 500008**

Sub: Newspaper Advertisement - Disclosure under Regulation 30 and 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015

Dear Sir/Madam,

Pursuant to Regulation 30 and 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, please find enclosed copies of newspaper advertisement regarding the financial results of the company for the quarter ended June 30, 2021 as published in Business Line (English) and Eenadu (Telugu) and Andhra Jyothi (Telugu) newspapers today i.e. August 16, 2021.

We request you to take the same on record.

Thanking you

Yours faithfully,
For Amara Raja Batteries Limited

VIKAS SABHARWAL
Digitally signed by VIKAS SABHARWAL
Date: 2021.08.16 11:31:07 +05'30'

Vikas Sabharwal
Company Secretary

Encl: Enclosed as above

'India should have an index for steel pricing'

Tata Steel MD says the index will ensure transparency and certainty in pricing

SURESH P IYENGAR
Mumbai, August 15

In a bid to assuage concerns over steel pricing and allegations of industry cartelisation, Tata Steel has suggested an index-based pricing to ensure transparency and ease the pressure on both the user and steel companies.

"We can find a way to index steel prices and follow it both ways when prices go up and down. I say this from my experience with Index in Singapore," TV Narendran, Managing Director, Tata Steel told *BusinessLine*.

"When steel prices dropped two years back, I do not think any benefit went to the government. So if we have an index it will benefit both ways. We have to think of some mechanism. As a steel company, if asked for a fixed price, forever I am happy to offer it. Instead of dealing with different price points at $350 and $1,000, if you give me a $650 guaranteed price, it will help us in making investments. As steel makers, we want a steady price but it does not work that way," said Narendran.

> "I do not think any company or group of companies can control steel prices. Ultimately, what happens in steel prices is dependent on what happens in China. Every other thing is irrelevant."

Allegations of cartelisation

Early this month, the Association of Indian Forging Industry had alleged that the steel industry had formed a cartel as the demand letter for a price increase from steel mills across the country was worded identically.

Countering this, Narendran said "I do not think any company or group of companies can control steel prices. Ultimately, what happens in steel prices is dependent on what happens in China. Every other thing is irrelevant."

Citing an example of how the index in Singapore helped stakeholders, Narendran said steel in a road project is just 5 per cent of the cost. If the price goes up by 30 per cent, the cost goes up to 8 per cent. "Eventually, the person building the road in Singapore follows the index to ensure the contractor does not suffer and the government benefits if prices drop," he said.

TV Narendran, Managing Director, Tata Steel

The user industry has been complaining that high steel prices have been draining their competitiveness and their existence is threatened with margins being wiped out.

'Unfair to accuse firms'

Narendran said it is unfair to accuse steel companies as prices in India are a reflection of what is happening in the international markets. "We did not have too many sympathisers when steel prices dropped. It is unfair to accuse the industry of doing something different," he said.

"If the steel price in India was going up and, in the rest of the world, it was dropping, you can say something is fishy," he added. "I dare say, still steel prices in India are cheaper compared to anywhere in the world even during the peak."

Narendran said that while the steel price in Europe is €1,100, in the US it is $1,800, but in India it is less than $1,000.

"Nobody likes steel prices going up rapidly, we respect that sentiment. Many people who had fixed-price contracts were extremely upset," he said. "But they should not blame the Indian steel industry in isolation as it was a reflection of what was happening globally."

Tata Steel had reported a consolidated net profit of ₹9,768 crore in June quarter against a loss of ₹4,628 crore logged in the same period last year, on the back of higher sales and better realisation.

The net profit in the quarter was much higher than the full-year profit of last fiscal.

@7, PMJDY has 43 crore beneficiaries

Database of the financial inclusion scheme can be used to build credit models: Experts

G NAGA SRIDHAR
Hyderabad, August 15

As India celebrates its 75th Independence Day, nearly 43 crore poor beneficiaries have a basic bank account, thanks to the Centre's flagship financial inclusion scheme — Pradhan Mantri Jan Dhan Yojana (PMJDY).

The scheme, announced by Prime Minister Narendra Modi in August 2014, has dispelled initial apprehensions on its efficacy and proved to be a steady vehicle for financial inclusion.

As per the latest government data, PMJDY now has 42.89 crore beneficiaries (basic bank account holders) with ₹1,43,834 crore total balance.

More than half of them are women (23.76 crore), while 28.57 crore are from rural and semi-urban areas.

'Unparalled achievement'

On the impact of the scheme so far, D Janakiram, Director, Institute for Development and Research in Banking Technology (IDRBT), an arm of the RBI, said, "PMJDY has done extremely well so far... The massive financial inclusion achieved by the scheme is unparalleled."

A senior State Bank of India official said the average balance in the accounts, which is in the ₹3,000-3,500 range across banks, is 'an indication' that the scheme has now become a channel for savings for the low-income families.

"The total deposit balance of ₹1.43-lakh crore is actually a huge amount. Our studies have shown that a good number of these accounts are being regularly used," Prasanna Tantri, Executive Director, Center For Analytical Finance, Indian School of Business (ISB) said.

The next step

The Global Findex data base of the World Bank has also shown 'substantial' increase in financial inclusion in the country after 2014.

As per the index, 80 per cent of people above 15 years of age in the lower-middle income group have a bank account now compared to 53 per cent in 2014.

More than half of the PMJDY beneficiaries are women (23.76 crore), while 28.57 crore are from rural and semi-urban areas THE HINDU

While the contribution of PMJDY has been well recognised, there is also a need to scale up to the next level, say experts.

"Going forward, we should move from financial inclusion to financial empowerment by providing credit. The PMJDY should become PM Jan Dhan Vridhi with universal access to bank credit to the most underprivileged sections of our society," the IDRBT chief said.

It would also need a model of credit history, which will require reduction in cash transactions and moving to digital transactions and building credit models using artificial intelligence/machine learning techniques, he added.

"We should think of building India's next generation digital financial infrastructure focusing on these needs and to reduce per transaction cost as well as the cost of maintaining these accounts," Janakiram said.

According to Tantri, there is a need to build up a data base to capture the income, transaction history of the Jan Dhan account holders on the basis of which credit delivery models can be worked out. "As of now, we have only aggregate data."

Banks and fintechs can do further data analysis to create a new data base," he added.

'Breakthrough infections not a symptom of vaccine inefficiency'

N MADHAVAN / PT JYOTHI DATTA
Chennai/Mumbai, August 15

Questions abound when it comes to the coronavirus and the path it will take in future. As Chief Scientist at the World Health Organization, Soumya Swaminathan is well placed to respond to them. In a free-wheeling chat with *BusinessLine*, she talks about the third wave, threat of a mutant that can outfox existing vaccines, breakthrough infections and the possible need for a booster dose. Excerpts:

THE BL INTERVIEW

Do you see a third wave as far as India is concerned?

There is no certainty and there is no way of predicting whether and when there will be a third wave. After the second wave, case incidents came down but have settled down in the baseline of 35,000-40,000 cases a day, and it has been stable now for several weeks.

Factors that will influence a possible third wave are the level of immunity in the population. Today, we know that a significant proportion of Indians, that is 65 per cent, have been exposed to the virus, according to the ICMR sero survey. About 30 per cent of the population has received one dose and those who have received two doses is less than 10 per cent. So, there is some amount of immunity in the population, which should be beneficial. We will see a continuing transmission state with localised ups and downs as the virus moves through a population looking for more people to infect. I don't anticipate another wave like the second.

But how real is this threat of mutants which can elude existing vaccines or re-infect people?

It's a very real threat. We have seen how these variants are emerging; each variant seems to have certain properties which gives it some advantage over the previous variant. We are lucky that vaccines are still able to protect us from all the existing variants. Alpha, Beta, Gamma and Delta are the four variants of concern. But there are still several people who are not vaccinated and that's the kind of scenario in which the virus can actually evolve and mutate to its advantage. Therefore, the threat of new variants emerging is present and hence the push to vaccinate people as quickly as possible.

> We have seen some countries using AstraZeneca followed by mRNA vaccines, but we need more research on vaccine mixing

Among the vaccinated population, there are breakthrough infections. How does one deal with this?

People have to understand that the main goal of the vaccines is to prevent them from getting severely infected by the virus. It would have been an added advantage if the vaccines had prevented transmission; some of them do but they don't give sterilising immunity.

So, when people talk about breakthrough infections, they are mainly talking about symptomatic infections. But in every country where there is currently a surge, majority of the people landing up at the hospitals are the unvaccinated. Most people who die are those who have not been vaccinated, So it is very clear that the vaccines are extremely effective in preventing severe disease. So, the breakthrough infections should not give us a false idea that the vaccines are not working.

Your views on mixing vaccine doses?

India has only given approval for a trial of mixing Covishield and Covaxin. I think it is good because we actually need more data, and the advantages of mixing and matching are that if you run out of supply, you can rely on different vaccines. Also, there is a possibility that different vaccine platforms might stimulate the immune system in different ways, so it might actually end up being beneficial.

But we don't know the side-effects or risks that could arise. We have seen some countries using AstraZeneca followed by mRNA vaccines, but we need more research on vaccine mixing and then the data from those studies will feed into the policy.

> Our goal is to ensure that 10 per cent of the population of every country is vaccinated by Sept; 40 per cent by the year-end and 70 per cent by the middle of next year. For this to happen, available supplies have to be distributed equitably

Developed countries are considering booster doses. Will this come in the way of the world winning over the virus?

The WHO had a consultation on the need for boosters on Friday. As of now, in countries that started vaccinating as early as in December/January, such as the UK, Israel, the US, there is no indication that the people who got vaccinated are falling sick. So, there is no reason to rush into booster doses for the population as we do not have the evidence that immunity is waning after vaccination and that it needs to be boosted. The FDA (Food and Drug Administration) and CDC (the US Centres for Disease Control and Prevention) have allowed a third dose for people who are immunosuppressed. Studies have shown that they don't develop antibody responses even after two doses. The third dose, in such cases, is part of the primary series and not a booster dose.

Our goal now is to ensure 10 per cent of the population of every country is vaccinated by September; 40 per cent by the end of the year and 70 per cent by the middle of next year. For this to happen, the available supplies have to be distributed fairly and equitably around the world.

That's at risk now. There are no scientific reasons to give boosters.

Secondly, it is ethically wrong to deprive somebody of primary course of vaccination, while some countries are keeping stockpile of reserves for a booster that is going to be needed in the future.

> The threat of new variants emerging is always there and that's why the whole push to vaccinate people as quickly as possible
>
> SOUMYA SWAMINATHAN, Chief Scientist, WHO

When do you see Covaxin getting recognised globally?

Bharat Biotech provided the first set of data that was uploaded around July 19 and additional data was provided to the committee last week. I think the initial review of the dossier has been done, the additional data needs to be reviewed and the technical advisory committee, as far as I know, will meet around the first week of September. So, the decision on Covaxin will perhaps be out in mid-September.

Bharat Biotech is also developing a nasal vaccine, Zydus Cadila an intradermal one...vaccine – your thoughts on these different delivery systems?

It's very good to see these alternative delivery systems, particularly the intranasal and intradermal routes. The preliminary phase 1 data look good in terms of antibody responses. So, we need to wait for the results of phase 2 and 3 clinical trials for both these delivery routes.

There are advantages in going away from injectables in terms of ease of administration, vaccine hesitancy may reduce, cost will hopefully come down and healthcare workers need not be trained to give injections. But it's a bit premature to say whether these are as safe and efficacious as the vaccines that we have now.

When you met the Union Health minister last week, did you get an indication on when India might start exporting again to COVAX?

Yes, we did discuss that, and the fact is that a large part of the world actually depends on vaccines manufactured in India, particularly COVAX. The Minister said India is very committed to supplying to low- and middle-income countries (LMIC) through COVAX and as soon as the supply situation in India is sufficient to meet the domestic needs, this will resume. We are probably looking at the fourth quarter of this year; October or November is what was indicated.

> There is no reason to rush into booster doses for the population as we do not have the evidence that immunity is waning after vaccination

That's quite close from now.

Yes, it is, and I was very happy to hear that.

What will be your advice to the government of India to ensure that even if there is a third wave, it is completely manageable?

The first is to expand vaccination as quickly as possible and to vaccinate the vulnerable first – the 45-plus age group should be covered as rapidly as possible because most of the severe cases and deaths are going to happen in that group if at all there is a future wave.

Also, one needs to look at granular data. Elderly/vulnerable populations, geographic areas that had less exposure to the virus in the past and lower vaccine coverage should be prioritised.

Second is to strengthen the healthcare system. This is not just in terms of making sure that there is oxygen and other supplies. Focus should be on rural areas. The Delta swept through the big cities and 80-90 per cent of the population there has antibodies. It's the smaller towns and villages that are at higher risk. So, beefing up the health system in the rural areas is critical.

Third would be to keep a close eye on the indicators that will warn us of an impending wave – like R0, test positivity rate, and so on.

We also need to make sure the testing rates stay very high so that we are not missing the cases.Then we should maintain all the public health and social measures like mask wearing and physical distancing.

Do you think it's a good idea to open schools when those below 18 years are yet to be vaccinated?

I firmly believe that children being out of school any longer will have an irreversible impact on a whole generation of our students, particularly, those who come from the underprivileged sections of society.

Children do not need to be vaccinated before schools reopen. There is no country in the world which has waited for children to be vaccinated.

We know that children who get infected get only very mild symptomatic illness. In fact, two-thirds of children in India are seropositive, says ICMR's sero survey. So why keep millions of children at home?

ఆడపిల్లలకు రక్షణేదీ?

» స్వాతంత్ర్య దినోత్సవం నాడే విద్యార్థినిపై ఘాతుకం కలిచివేసింది

» జగన్ పాలనలో అరాచకం వికృత రూపం దాల్చింది

» మహిళలపై అత్యాచారాలు నిత్యకృత్యమయ్యాయి: చంద్రబాబు

అమరావతి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం నాడే.. గుంటూరు జిల్లా కేంద్రంలో పట్టపగలు నడిరోడ్డుపై బీటెక్ విద్యార్థినిని అత్యంత కిరాతకంగా హత్య చేయడం తనను తీవ్రంగా కలిచివేసిందని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి ఆడపిల్ల ఒంటరిగా బయటకు రాగలిగనప్పుడు అసలైన స్వాతంత్ర్యం అని గాంధీ మహాత్ముడు శతాబ్దం క్రితమే అంటే.. ఏపీలో వైసీపీ అరాచక పాలనలో పట్టపగలు ఆడపిల్ల సొంత ఇంట్లోనైనా భద్రంగా ఉండగలిగితే స్వాతంత్ర్యం వచ్చినట్లేనని మహిళా లోకం భావిస్తోందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు.. ముఖ్యమంత్రి నివాసానికి దగ్గరలోనే ఈ దారుణ ఘటన జరిగిందంటే, రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. జగన్ పాలనలో అరాచకం వికృత రూపం దాల్చిందని ధ్వజమెత్తారు. గత రెండేళ్లలో 500పైగా మహిళలపై దాడులు, అత్యాచార ఘటనలు జరిగాయని, నేటికీ చాలా కేసుల్లో నిందితుల్ని పట్టుకోలేకపోవడం ప్రభుత్వ చేతకాని తనమా? లేక నిందితులకు ప్రభుత్వమే రక్షణ కల్పిస్తోందా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నివాసానికి కూతవేటు దూరంలోని సీతానగరంలో మహిళపై గ్యాంగ్ రేప్ జరిగితే నేటికీ నిందితుల్ని పట్టుకోలేకపోవడానికి కారణమేంటని నిలదీశారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో దళిత మహిళ నాగమ్మని అత్యాచారం చేసి, చంపితే నేటికీ ఆ కేసులో పురోగతి లేకపోవడం విచారకరమన్నారు. దళిత మహిళ హోం మంత్రిగా ఉన్న రాష్ట్రంలో అతి ఎక్కువగా దళిత మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు జరుగుతున్నా, స్పందించకపోవడానికి ఆమె షాడో హోం మంత్రి చేతిలో కీలుబొమ్మగా మారడమే కారణమని ఆరోపించారు. ఏకంగా ముఖ్యమంత్రి చెల్లెలు సునీతారెడ్డి తనకు ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేసిందంటే, ఇక సామాన్యులకు ఈ ప్రభుత్వం నుంచి ఇంకేమి భద్రత దొరుకుతుందని ప్రశ్నించారు. మహిళలకు భద్రత కల్పించడమంటే ప్రచారం కోసం కోట్లు ఖర్చు పెట్టి, సొంత పేపరుకు ఫేక్ ప్రకటనలు ఇవ్వడం, దిశలాంటి గాలి చట్టాలు, ఖాళీ జీవోలు ఇవ్వడం కాదని ఎద్దేవా చేశారు.

చెల్లికే రక్షణ ఇవ్వలేని సీఎం.. మహిళలకేమి భద్రత కల్పిస్తారు?లోకేశ్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జగన్‌రెడ్డి దిశ చట్టం, మహిళల రక్షణ అంటూ ఉపన్యాసం ఇస్తున్న సమయంలోనే గుంటూరులో దళిత యువతి రమ్యని ఓ మృగాడు అత్యంత కిరాతకంగా హత్య చేయడం దారుణమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. సొంత చెల్లికే రక్షణ కల్పించలేని సీఎం.. రాష్ట్రంలో మహిళలకు ఇంకేమి రక్షణ కల్పిస్తారని ఎద్దేవా చేశారు. రమ్యను హత్య చేసిన 12 గంటల తరువాత సీఎం స్పందించడంపై ట్వీట్ చేస్తూ... 'మీ నిద్ర మొఖం పాలనతో ఇంకెంతమంది అమ్మాయిల్ని బలి చేస్తారు?' అని ప్రశ్నించారు. రమ్య తండ్రి, చెల్లితో ఆయన ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు.

అసమర్థపాలన వల్లే అఘాయిత్యాలు

శాంతిభద్రతలను పరిరక్షించలేని, మహిళలకు రక్షణ కల్పించలేని అసమర్థ పాలన రాష్ట్రంలో సాగుతోందని టీడీపీ నేతలు విమర్శించారు. ఈ ఘటనతో రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని తేలిపోయిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు చినరాజప్ప అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని సీఎం చెప్పడం, అది విని డీజీపీ ఆనందించడం హాస్యాస్పదమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో దళితుల మానప్రాణాలకు రక్షణ కరువైందని మాజీ మంత్రి జవహర్ మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలపై సీఎం నోరెందుకు మెదపడం లేదని అంగన్‌వాడీ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత నిలదీశారు. దిశ చట్టాన్ని దిశ లేని చట్టంగా మార్చారని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ విమర్శించారు. "దిశ శకటాలకు బహుమతులివ్వడం కాదు.. ఆడ పిల్లలకు రక్షణ, భరోసా కల్పించడమే అసలైన బహుమతి. స్వాతంత్ర్య వేడుకలు జరుపుకునే ఆగస్టు 15న కూడా దళితులపై హత్యాకాండల పరంపర ఆగలేదు" అని తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత మండిపడ్డారు.

ప్రభుత్వం విఫలమైంది: ఆనందబాబు

మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడులను నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు అన్నారు. రమ్య మృతదేహాన్ని ఆయన జీజీహెచ్‌లో పరిశీలించారు.

పట్టపగలు.. నడిరోడ్డుపై..

దళిత యువతి దారుణ హత్య

హత్యకు గురైన బీటెక్ విద్యార్థిని రమ్య

» గుంటూరులో ప్రేమోన్మాది ఘాతుకం

» బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం

» మృతదేహాన్ని పరిశీలించిన హోంమంత్రి

రమ్య మృతదేహంపై పడి రోదిస్తున్న తల్లిదండ్రులు

నిందితుడు శశికృష్ణ

అమరావతి(ఆంధ్రజ్యోతి), గుంటూరు(కార్పొరేషన్), ఆగస్టు 15: గుంటూరులో ప్రేమోన్మాది ఘాతుకానికి ఓ ఇంజనీరింగ్ విద్యార్థిని బలైపోయింది. పట్టపగలు నడిరోడ్డుపై అందరూ చూస్తుండగానే ఆమెపై ప్రేమోన్మాది కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసి చంపేశాడు. ఓ పక్క వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకొంటున్న సమయంలోనే ఈ దారుణం జరగడం కలకలం రేపింది. గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామానికి చెందిన నల్లపు వెంకటరావు కుమార్తె రమ్య(19) గుంటూరు సమీపంలోని సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది. నెలరోజుల క్రితం పరీక్షలు రాసేందుకు పెదకాకాని రోడ్డు పరమయ్యకుంటలోని నాయనమ్మ ఇంటికి వచ్చి అక్కడే ఉంటోంది. ఆమెకు వట్టిచెరుకూరు మండలం ముట్లూరు గ్రామానికి చెందిన శశికృష్ణతో పరిచయం ఏర్పడింది. అతను ప్రేమిస్తున్నానంటూ రమ్య వెంటపడేవాడు. ఆదివారం ఉదయం రమ్య బయటకు వెళ్లి నాయనమ్మకు టిఫిన్ తీసుకొచ్చింది. కొద్దిసేపటికే శశికృష్ణ ఫోన్ చేయగా ఇప్పుడే వస్తానని నాయనమ్మతో చెప్పి బయటకు వెళ్లింది. రోడ్డుపైకి వచ్చిన రమ్య శశికృష్ణ బండి ఎక్కి రోడ్డు దాటి ముందుకు వెళ్లింది. ఇంతలో అక్కడ ఇద్దరి మధ్య మాటామాటా పెరగడంతో రమ్య బైకు దిగిపోయి రోడ్డు ఇవతలి పక్కకు వచ్చేసింది. శశికృష్ణ వెంటనే బైకు దిగి వచ్చి రమ్యను చేత్తో రెండు దెబ్బలు కొట్టాడు. కింద పడిన ఆమెను తన వెంట తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా ఆరు పోట్లు పొడిచాడు. జనం గుమిగూడుతుండటంతో నిందితుడు అక్కడి నుంచి పరారై, తన సెల్‌ఫోన్‌ను స్విచాఫ్ చేశాడు. బాధితురాలిని 108 వాహనంలో గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా, కొన్ని నిమిషాలకే తుదిశ్వాస విడిచింది. తండ్రి వెంకటరావు, ఇతర కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకొని గుండెలు బాదుకుంటూ విలపించారు. మృతదేహంపై పడి కన్నీరుమున్నీరుగా రోదించారు.

సమయం ఆదివారం ఉదయం 10 గంటలు.. స్థలం గుంటూరు నగరంలోని పరమయ్యకుంట ప్రాంతం.. పాతగుంటూరు పోలీస్‌స్టేషన్‌కు కిలోమీటరు దూరం మాత్రమే. రద్దీగా ఉన్న ఆ ప్రాంతంలో రోడ్డుపై వాహనాలూ ఎక్కువగానే వెళ్తున్నాయి. అంతలోనే అక్కడ ఓ యువకుడు దళిత యువతిపై దాడి చేశాడు. ముందు చేతులతో రెండు దెబ్బలు వేశాడు. అనంతరం తన వద్ద ఉన్న కత్తితో ఆమెను ఆరు పోట్లు పొడిచాడు. యువతి ప్రాణాలు తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నా, ఆమె చేతిని గట్టిగా పట్టుకొని ఈ దారుణ కాండను కొనసాగించాడు. పదుల సంఖ్యలో అక్కడ చేరిన జనం చోద్యం చూస్తున్నారే కానీ, ఒక్కరూ నిందితుడిని అడ్డుకునే సాహసం చేయలేకపోయారు. కొన్ని నిమిషాల పాటు కొనసాగిన ఈ హత్యాకాండకు అక్కడున్న సీసీ కెమెరా సాక్ష్యంగా నిలిచింది.

పోలీసుల అదుపులో నిందితుడు..

నిందితుడు శశికృష్ణను పోలీసులు పట్టుకున్నారు. యువతిని పొడిచిన తర్వాత ఘటన స్థలం నుంచి పారిపోయిన నిందితుడు తన ఫోన్ స్విచ్చాఫ్ చేసి తల్లి నివాసం ఉంటున్న గోళ్లపాడు గ్రామానికి వెళ్లిపోయాడు. పోలీసులు ప్రత్యేక బృందాలు గోళ్లపాడు గ్రామానికి చేరుకోగా వారిని చూసి శశికృష్ణ పారిపోయేందుకు ప్రయత్నించాడు. తెలుగు ఐటీ పక్కనున్న పంట కాల్వలో దూకి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గుంటూరు తీసుకువచ్చే క్రమంలో రమ్యను చంపిన కత్తితోనే పీక కోసుకునేందుకు అతడు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అతడి మెడ వద్ద స్వల్ప గాయాలైనా పోలీసులు చికిత్స చేయించారు. అనంతరం పాతగుంటూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

శశికృష్ణది జులాయి జీవితం..

శశికృష్ణ తల్లిదండ్రులు వేర్వేరుగా ఉంటున్నారు. తండ్రి ముట్లూరు గ్రామంలో ఉండగా, తల్లి ముప్పాళ్ల మండలంలోని గోళ్లపాడు గ్రామంలో ఉంటోంది. తొమ్మిదో తరగతి వరకు చదువుకున్న శశికృష్ణ జులాయి తనానికి అలవాటు పడ్డాడు. కొన్నాళ్లు తల్లి వద్ద, మరికొన్నాళ్లు తండ్రి వద్ద ఉంటూ కాలం గడుపుతుండేవాడు. ఈ క్రమంలో ఫేస్‌బుక్ ద్వారా రమ్య పరిచయం కావడంతో ప్రేమించమని ఆమె వెంటపడుతున్నాడు. ప్రేమను నిరాకరించడంతో రమ్యను కత్తితో పొడిచి చంపేశాడు. నిందితుడి ఆచూకీ కోసం పోలీసులు ప్రత్యేక బృందాల ద్వారా దర్యాప్తు ప్రారంభించారు. సీసీ ఫుటేజీ, మృతురాలి ఫోన్‌లోని ఫోటోల ఆధారంగా నిందితుడిని శశికృష్ణగా గుర్తించారు.

ఘటనపై సీఎం ఆరా

రమ్య హత్యపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరా తీశారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. దిశ చట్టం కింద వేగంగా చర్యలు తీసుకుని దోషులకు కఠిన శిక్ష పడేలా చేయాలని ఆదేశించారు. బాధిత కుటుంబానికి పది లక్షల రూపాయలు ప్రకటించారు. దర్యాప్తు వేగంగా చేయాలని ఆదేశించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని, రూ.10 లక్షలు పరిహారం అందజేయాలని అధికారులను ఆదేశించారు.

ఉరిశిక్ష సబబు: హోంమంత్రి

ఇలాంటి ఘటనలకు పాల్పడే నిందితులకు ఉరిశిక్షే సబబని రాష్ట్ర హోంమంత్రి మేకతోటి సుచరిత అన్నారు. జీజీహెచ్‌లో రమ్య మృతదేహాన్ని ఆమె పరిశీలించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ మహిళలను ఇంత దారుణంగా హత్య చేస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుడికి ఉరిశిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏదైనా సమస్య ఉంటే శాంతియుతంగా పరిష్కరించుకోవాలి గానీ, దారుణంగా హత్యకు పాల్పడటం సబబు కాదన్నారు. కాగా, నిందితులు ఎంతటివారైనా వదిలే ప్రసక్తే లేదని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ చెప్పారు. మానవ మృగంగా మారిన నిందితుడికి శిక్ష పడేలా చేస్తామని హామీ ఇచ్చారు. గుంటూరు అర్బన్ ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ కూడా జీజీహెచ్‌కు వచ్చి రమ్య మృతదేహాన్ని పరిశీలించారు.

డీజీపీని వైసీపీ కార్యకర్తగా చేర్చుకోండి

» సవాంగ్ డీజీపీగా ఉండటం దౌర్భాగ్యం

» మావోయిస్టులే లేరన్నప్పుడు కూంబింగ్ ఎందుకు?

» ఏఓబీలో దెబ్బతిన్నా.. గెలుపుమాదే

» మావోయిస్టు పార్టీ ఏఓబీ ఎస్‌జడ్‌సీ కార్యదర్శి గణేశ్

అమరావతి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కనీస సామాజిక అవగాహన, చారిత్రక వాస్తవాలు చూడలేని గౌతమ్ సవాంగ్‌ను డీజీపీగా నియమించడం దౌర్భాగ్యమని మావోయిస్టు పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన్ను డీజీపీగా కంటే వైసీపీ కార్యకర్తగా చేర్చుకుంటే మేలని సీపీఐ(మావోయిస్టు) పార్టీ ఆంధ్రా-ఒడిశా ప్రత్యేక జోనల్ కమిటీ (ఏఓబీఎస్‌జడ్‌సీ) కార్యదర్శి గణేశ్ ఎద్దేవా చేశారు. ఇటీవల మావోయిస్టు నేతల లొంగుబాటు సందర్భంగా డీజీపీ గౌతమ్ సవాంగ్ విలేకరుల సమావేశంలో ఏఓబీలో మావోయిస్టులు ఉనికి కోల్పోవడం వల్లే లొంగిపోతున్నారని, ఉనికి కోసం సమస్యలు సృష్టిస్తున్నారని వ్యాఖ్యానించడాన్ని గణేశ్ ఆదివారం ఓ ప్రకటనలో ఖండించారు. 'నిజంగా ప్రజలకు సమస్యలే లేవు. ఆగస్టు 9న ఆదివాసీ దినోత్సవాన్ని ఆదివాసీలే ఎందుకు బహిష్కరించారు. మావోయిస్టుల ఉనికే లేనప్పుడు వేలాది బలగాలను మన్యంలోకి పంపి కూంబింగ్ ఎందుకు చేస్తున్నారు? పెద్ద ఎత్తున క్యాంపులు పెట్టి అక్కడ ఆదివాసీలు, ప్రజలపై దాడులు ఎందుకు చేస్తున్నారు?' ఈ ప్రశ్నలకు డీజీపీ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఓబీలో ఉద్యమం బలహీనపడిన మాట వాస్తవమే అని, అయితే, తాము మళ్లీ పుంజుకుని గెలిచి తీరుతామని గణేశ్ స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ ఉద్యమానికి తాము మద్దతు ఇస్తే డీజీపీ ఉలిక్కిపడుతున్నారని, తమ పార్టీ కేవలం మద్దతుతోనే ఆగదని, విజయం సాధించే దిశగా నాయకత్వం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలో అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాలల విలీనం, నూతన విద్యావిధానం వంటి ప్రజావ్యతిరేక విధానాల వల్ల లక్షలాది మంది నిరుద్యోగులవుతున్నారని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతం కూడా ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని గణేశ్ ధ్వజమెత్తారు. మన్యంలో లేటరైట్ పేరుతో లక్షల కోట్ల రూపాయల విలువైన సంపద, బాక్సైట్ తరలింపుపై ఆదివాసీలు, ప్రజలు వీరోచితంగా పోరాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనుమరుగు అయిందని, మీడియా, ప్రతిపక్షం, ప్రజాసంఘాలకు కనీస భావప్రకటనా స్వేచ్ఛ లేకుండా అత్యంత క్రూరమైన నిర్బంధాన్ని అమలు చేస్తూ నియంత పాలన కొనసాగిస్తున్నారని సర్కారుపై ధ్వజమెత్తారు. లొంగిపోయిన మావోయిస్టు సుధీర్ నైతికంగా పతనమై మరో సభ్యురాలైన మహిళను లోబరుచుకోవడంతో పార్టీ బహిష్కరించిందని ఆయన ఆరోపించారు.

ప్రధాని ప్రసంగం ఓ హరికథ: నారాయణ

విజయవాడ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ చేసిన ప్రసంగం ఓ హరికథను తలపించిందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ విమర్శించారు. ఆయన చెప్పేవన్నీ మాటలకే పరిమితమవుతున్నాయని, ఆచరణలో మాత్రం వాటికి భిన్నంగా ఉంటున్నాయని పేర్కొన్నారు. విజయవాడ దాసరి భవన్‌లో ఆయన మీడియాతో ఆదివారం మాట్లాడారు. ప్రధాని ప్రసంగం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేలా ఉందని, తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ఈ ప్రసంగం ద్వారా హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొట్టి, తద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందడానికి మోదీ ప్రయత్నించారని విమర్శించారు. అఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్ల దాడులపై ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఉగ్రవాదులు మనదేశం వైపు చొచ్చుకు వచ్చే అవకాశం ఉందన్నారు. ముందుగానే మేల్కొంటే మంచిదని అభిప్రాయపడ్డారు.

బాపూజీ విగ్రహానికి కళ్లజోడు

గాంధీజీ విగ్రహానికి కళ్లజోడు ఏర్పాటు చేస్తున్న బీజేపీ నేతలు

తిరుపతి(కొర్లగుంట), ఆగస్టు 15: ఆర్టీసీ బస్టాండుకు సమీపంలో ఉన్న గాంధీ విగ్రహం కళ్లజోడు లేకుండా ఉండటాన్ని బీజేపీ నాయకులు గుర్తించారు. ఆదివారం పంద్రాగస్టును పురస్కరించుకుని బాపూజీ విగ్రహానికి సరిపడా కళ్లజోడును తయారు చేయించి, అలంకరించారు. బీజేపీ కల్చరల్ సెల్ కన్వీనర్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు అక్కిపల్లి మునికృష్ణయాదవ్, తొండంనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, చంద్రబాబుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బంజారాలకు తాండా ఏర్పాటు చేయాలి

తిరుపతి(కల్చరల్), ఆగస్టు 15: నగరంలో రాష్ట్ర ప్రభుత్వం బంజారాలకు ప్రత్యేక తాండాను ఏర్పాటు చేయాలని హథీరాం బావాజీ బంజారా సేవాసంఘ అధ్యక్షుడు, కార్పొరేటర్ హనుమంత్‌నాయక్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం గిరిజన భవనంలో బంజారాల ఆత్మీయ సభ నిర్వహించారు. రాంబాబునాయక్, బాలాజీ నాయక్, రామ్‌నాయక్, సిద్ధారామ్, లక్ష్మీరామ్ నాయక్, శంకర్‌నాయక్, మునస్వామి నాయక్ పాల్గొన్నారు.

వెంగమాంబ వర్ధంత్యుత్సవాలు ప్రారంభం

తిరుపతి(కల్చరల్), ఆగస్టు 15: అన్నమాచార్య కళా మందిరంలో వెంగమాంబ ఆదివారం వర్ధంత్యుత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సాహితీ సదస్సుకు ఆచార్య కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. బెనారస్‌కు చెందిన హిందూ విశ్వవిద్యాలయ ఆచార్యుడు భమిడిపాటి విశ్వనాథం, ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ, శ్రీకాళహస్తికి చెందిన చాముండేశ్వరరావు, చంద్రగిరికి చెందిన కేశవులు, వెంగమాంబ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డాక్టర్ సి.లత, తదితరులు పాల్గొన్నారు.

'ఉచిత విద్య, ఉపాధిలో పేదలకు అన్యాయం'

తిరుపతి(ఆటోనగర్), ఆగస్టు 15: రాష్ట్రంలో పాలక ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య, ఉపాధిలో పేదలకు అన్యాయం జరుగుతోందని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి ఈశ్వరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బైరాగిపట్టెడ సీపీఐ కార్యాలయంలో రెండ్రోజులుగా జరిగిన రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. రామకృష్ణ, కె.రామానాయుడు, శివారెడ్డి, వెంకటేశ్, రామకృష్ణ, దాము, పాల్గొన్నారు.

మహిళలపై దాడులను అరికట్టండి: టీఎన్ఎస్ఎఫ్

తిరుపతి(కల్చరల్), ఆగస్టు 15: మహిళలపై దాడులను అరికట్టాలని టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ప్రెసిడెంట్ కొట్టె హేమంత్‌రాయల్, టౌన్ ప్రెసిడెంట్ వెంకటేశ్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం వారు మీడియాతో మాట్లాడారు. గుంటూరులో ప్రేమోన్మాది ఓ బీటెక్ విద్యార్థినిపై చేసిన ఘాతుకం బాధాకరమన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవు అనడానికి ఈ సంఘటన మచ్చుతునక అన్నారు.

రాస్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

తిరుపతి సిటీ, ఆగస్టు 15: ఎస్టీవీ నగర్‌లో ఆదివారం రాస్ క్లినిక్ ఆధ్వర్యంలో వే ఫౌండేషన్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సుభోదయం ఆస్పత్రి అధినేత డాక్టర్ దామోదరం, రాష్ట్ర వైద్య సలహా మండలి సభ్యుడు డాక్టర్ రెడ్డెప్ప, డాక్టర్ మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

జెండా వందనం చేస్తున్న జవహర్‌రెడ్డి తదితరులు - జవహర్‌రెడ్డి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఏవీఎస్వో గంగరాజు, రిసెప్షన్ డిప్యూటీ ఈవో లోకనాథం, డీఎఫ్‌వో చంద్రశేఖర్ - జూనియర్ అసిస్టెంట్ చీర్ల కిరణ్ - సీనియర్ అసిస్టెంట్ నటరాజ - సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్

హిందూ ధర్మ ప్రచారంలో ప్రజల భాగస్వామ్యం పెంచుతాం

● పంద్రాగస్టు వేడుకల్లో టీటీడీ ఈవో జవహర్‌రెడ్డి

తిరుపతి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కొవిడ్ పూర్తిగా తగ్గిపోయాక హిందూ ధర్మ ప్రచారంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచనున్నట్టు, ఇందుకోసం టీటీడీలోని అన్ని ప్రాజెక్టులను ఒకే గొడుగు కిందకు తెస్తున్నట్టు ఈవో జవహర్ రెడ్డి తెలిపారు. తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలోని పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం ఆయన జెండా వందనం చేసి, ప్రసంగించారు. కొవిడ్ ఈ లోకం నుంచి పోవాలని నిరంతరంగా వివిధ కార్యక్రమాలు చేపట్టినట్టు గుర్తు చేశారు. తిరుమలలో హనుమంతుడి జన్మస్థానం అనేందుకు త్వరలో సమగ్రమైన గ్రంథాన్ని ముద్రిస్తున్నట్టు తెలిపారు. గోశాలను అన్నివిధాల అభివృద్ధిచేసి పంచగవ్య ఉత్పత్తులు, అగరబత్తుల తయారీ చేయనున్నామన్నారు. రాబోయే రోజుల్లో తిరుమలలోనే శ్రీవారికి వినియోగించే పుష్పాలు అందేలా 35ఎకరాల్లో 16వేల మొక్కలు పెంచుతున్నామన్నారు. తిరుమలలో కాలుష్య నివారణకు కృషి చేస్తున్నామన్నారు. అలిపిరి కాలిబాట మార్గంలో పైకప్పు నిర్మాణం బ్రహ్మోత్సవాల్లోపు పూర్తి చేస్తామన్నారు. చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను పాత బర్డ్ ఆస్పత్రిలో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో 500 శ్రీవారి ఆలయాలు నిర్మించనున్నట్టు వివరించారు. ఇంకా పరిష్కారం కాని అన్నమయ్య కీర్తనల పరిష్కారం వేగవంతం చేయనున్నట్టు తెలిపారు. ఎస్వీబీసీలో వేదం జీవననాదం, ఆయా విశేష రోజుల్లో కార్యక్రమాలు, సుందరకాండ, బాలకాండ, రామాయణం, వేదపారాయణంకు విశేష ఆదరణ వచ్చిందన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

తిరుపతి(కల్చరల్): ఎస్వీసంగీత కళాశాల విద్యార్థులు పలుగీతాలకు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. అలాగే అశ్వ, జాగిలాల ప్రదర్శన అలరించింది. అనంతరం ఉత్తమ సేవలందించిన వివిధ విభాగాలకు చెందిన 22 మంది అధికారులు, 274 మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అదేవిధంగా కొవిడ్ సమయంలో ఉత్తమ సేవలందించిన వైద్య విభాగంలోని ఆరుగురు ఉద్యోగులకు, టీటీడీ క్యాంటీన్‌లో విధులు నిర్వహిస్తున్న 14మంది సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో ధర్మారెడ్డి, జేఈవో సదా భార్గవి, సీవీఎస్వో గోపీనాథ్ జెట్టి, సీఈ నాగేశ్వరరావు, లా ఆఫీసర్ రెడ్డెప్పరెడ్డి, అదనపు సీవీఎస్వో శివకుమార్ రెడ్డి, సీఏవో బాలాజీ, డిప్యూటీ ఈవో ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.

8 ఏళ్లుగా ఉద్యోగం రాకుంటే..: రోజా

తిరుమల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎనిమిదేళ్లుగా ఉద్యోగం రాని వ్యక్తి మరణిస్తే దానికి బాధ్యులు ఎవరని నగరి ఎమ్మెల్యే రోజా ఆదివారం తిరుమలలో ప్రశ్నించారు. ఫేక్ సీఎం అంటూ లోకేశ్ మాట్లాడటం సరికాదన్నారు.

అలరించిన కన్యాకుమారి వయోలిన్ కచేరి

తిరుమల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తిరుమలలోని నాదనీరాజనం వేదికపై ఆదివారం రాత్రి నిర్వహించిన వయోలిన్ వాయిద్య కచేరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. నాదనీరాజనం 12వ వార్షికోత్సవం సందర్భంగా చెన్నైకు చెందిన ప్రముఖ వయోలిన్ వాయిద్య కళాకారిణి, టీటీడీ ఆస్థాన విద్వాంసురాలు కన్యాకుమారి తమ బృందంతో కలిసి ఈ ప్రదర్శన ఇచ్చారు. అన్నమయ్య, త్యాగరాజు వంటి ప్రముఖుల కీర్తనలను వయోలిన్‌పై అద్భుతంగా పలికించారు. వీరికి విటల్ రంగరాజన్, శ్రీకాంత్ వయోలిన్ సహకారం అందించగా, మోర్సింగ్‌పై రాజశేఖర్, మృదంగంపై సతీష్‌కుమార్ సహకరించారు. కాగా, ప్రతి ఏడాది ఆగస్టు 15న వయోలిన్ ప్రదర్శన ఇవ్వటం కన్యాకుమారికి ఆనవాయితీగా వస్తోంది.

ఒడ్డుకు ఇసుక లారీలు

» ఎక్స్‌కవేటర్లతో తరలించిన అధికారులు

» కృష్ణానదిలో ఎగువ నుంచి భారీగా వరద?

కంచికచర్ల, ఆగస్టు 15: వరద ప్రవాహంలో చిక్కుకుపోయిన ఇసుక లారీలను ఎట్టకేలకు ఆదివారం ఒడ్డుకు తరలించారు. కృష్ణాజిల్లా కంచికచర్ల మండలం చెవిటికల్లు రీచ్‌లో శుక్రవారం అర్ధరాత్రి ఇసుక లోడింగ్ కోసం వెళ్లిన 132 లారీలు, నాలుగు ట్రాక్టర్లు.. ఎగువ నుంచి వరద రావటంతో చిక్కుకుపోయిన సంగతి విదితమే. లారీల డ్రైవర్లను, కూలీలను శనివారం పడవల్లో ఒడ్డుకు చేర్చిన అధికారులు, ఆదివారం లారీలను ఎక్స్‌కవేటర్ల ద్వారా ఒడ్డుకు తరలించారు. విజయవాడ సబ్‌కలెక్టర్ ప్రవీణ్‌చంద్ తెల్లవారుజామున ఇక్కడకు వచ్చి పరిస్థితిని సమీక్షించారు. తహసీల్దార్ రాజకుమారి, నందిగామ రూరల్ సీఐ నాగేంద్రకుమార్, ఎస్ఐలు సుబ్రహ్మణ్యం, లక్ష్మి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పులిచింతల నుంచి నీటి ప్రవాహాన్ని తగ్గించారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఏపీఎస్‌పీ ఆర్ఎఫ్ సిబ్బందిని రప్పించారు. నదిలో చిక్కుకుపోయిన లారీలను ఎక్స్‌కవేటర్ల సాయంతో ఒడ్డుకు చేర్చారు. ప్రస్తుతం చెవిటికల్లు రీచ్‌లో ఇసుక తవ్వకాలు నిలిచిపోయాయి. ఎగువ నుంచి భారీగా వరద రావచ్చునని అధికారులు చెపుతున్నారు.

54700- 54900 శ్రేణి కీలకం!

సమీక్ష: సానుకూల అంతర్జాతీయ సంకేతాల మద్దతుతో గత వారం మార్కెట్లు రాణించాయి. [illegible]

ముడి ధరలు, ఎఫ్‌ఐఐ పెట్టుబడుల నుంచి సంకేతాలు అందిపుచ్చుకోవచ్చు.

తక్షణ మద్దతు స్థాయులు: 54,906, 54,306, 53,887

తక్షణ నిరోధ స్థాయులు: 55,850, 56,350, 57,000

సెన్సెక్స్ 54700- 54900 శ్రేణి దిగువన ముగిస్తే మరింత బలహీనపడొచ్చు.

– సతీశ్ కంఠేటి, జెన్ మనీ



కోడి గుడ్లు

15న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్) (100 కోడిగుడ్లు రూపాయల్లో)

హైదరాబాద్	390	గోదావరి	401
చిల్లర (ఒక గుడ్డు)	4.50	విశాఖపట్నం	425
వరంగల్	392	చిత్తూరు	433
16వ తేదీన విజయవాడ	411	చిల్లర (డజను)	60

కొత్త శిఖరాల దిశగా..

స్టాక్ మార్కెట్ ఈ వారం

• నిఫ్టీకి 16,800 వద్ద నిరోధం • ఆ స్థాయిపైన మరిన్ని లాభాలు • ఐటీ షేర్లలో సానుకూలతలు • సిమెంటు స్క్రిప్‌లలో లాభాల స్వీకరణ • గురువారం మార్కెట్లకు మొహర్రం సెలవు

చరిత్రాత్మక గరిష్ఠాలకు చేరిన దేశీయ సూచీలు, ఈ వారంలో మరిన్ని కొత్త శిఖరాలను చేరొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. [illegible] బయోటెక్‌లను; రేపు నమోదయ్యే కృష్ణ డయాగ్నస్టిక్స్‌ను మదుపర్లు నిశితంగా పరిశీలించవచ్చు. గురువారం మొహర్రం సందర్భంగా సెలవు కావడంతో, ఈ వారంలో నాలుగు రోజులే పనిచేయనున్న మార్కెట్లపై విశ్లేషకులు ఏమంటున్నారంటే..

[illegible] కోవచ్చు. గత వారం 4% పైగా పెరిగిన ఐటీ సూచీకి టీసీఎస్, ఇన్ఫీ, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రాలు కలిసొచ్చాయి.

• ఎంపిక చేసిన టెలికాం షేర్లలో కదలికలుంటాయి. శనివారం వెలువడ్డ వొడాఫోన్ ఐడియా ఫలితాల నుంచి మదుపర్లు సంకేతా[illegible] ఉండడం ఇందుకు నేపథ్యం.

• జూన్ త్రైమాసిక ఫలితాలు పూర్తవుతున్నందున బ్యాంకు షేర్లు ఒక శ్రేణికి లోబడి చలించవచ్చు. కరోనా నేపథ్యంలో రుణ ఎగవేతలపై ఆందోళన వ్యక్తమవుతోంది.

• ముడిపదార్థాల వ్యయాలు పెరుగుతుండడం.. [illegible] ఉండొచ్చు. ఆర్డర్లను కంపెనీలు పూర్తి చేసే తీరుపై మార్కెట్ దృష్టి సారించొచ్చు.

• జూన్ త్రైమాసిక ఫలితాల్లో రాణించిన ఓఎన్‌జీసీపై సోమవారం మదుపర్ల దృష్టి ఉంటుంది. ఇతర చమురు కంపెనీల షేర్లు ప్రతికూల ధోరణితో స్థిరీకరణకు గురికావచ్చు.

ఓలా విద్యుత్ స్కూటర్ @ 99,999

• ఎస్1 ప్రో ధర రూ.1,29,999
• సెప్టెంబరు 8 నుంచి బుకింగ్‌లు

బెంగళూరు: ఓలా ఎలక్ట్రిక్ సంస్థ ఉత్పత్తి చేస్తున్న విద్యుత్ స్కూటర్‌ను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆదివారం విడుదల చేశారు. ఇది రెండు వేరియంట్లలో లభించనుంది. ఓలా ఎస్1 ధర రూ.99,999 (ఎక్స్-షోరూమ్) కాగా ఎస్1 ప్రో ధర రూ.1,29,999గా ఓలా ఛైర్మన్, గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భవీశ్ అగర్వాల్ వెల్లడించారు. ఓలా ఎస్1ను సెప్టెంబరు 8 నుంచి వినియోగదార్లు కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. అప్పటివరకు రూ.499తో బుకింగ్‌లు స్వీకరిస్తామన్నారు. ఎక్స్‌పీరియెన్స్ సెంటర్లు నెలకొల్పుతామని, ఆన్‌లైన్‌లోనూ బుక్ చేసుకోవచ్చన్నారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో కంపెనీ జట్టు కట్టి రూ.2,999 ప్రారంభ ఈఎంఐతోనూ స్కూటర్లు అందించనుందని వివరించారు.

కొత్త విద్యుత్ స్కూటర్‌తో ఓలా ఛైర్మన్, గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భవీశ్ అగర్వాల్

• ఓలా ఎస్1ను ఒక్కసారి ఛార్జ్ చేస్తే గరిష్ఠంగా 181 కిలోమీటర్లు ప్రయాణించవచ్చు. దీని గరిష్ఠ వేగం గంటకు 115 కి.మీ. ఫాస్ట్ ఛార్జర్ సాయంతో 40 నిమిషాల్లోపు, స్కూటర్‌తో వచ్చే పోర్టబుల్ ఛార్జర్ సాయంతో 6 గంటల్లో ఛార్జింగ్ అవుతుంది. 3 సెకన్లలోపే 0-40 కి.మీ వేగం అందుకుంటుంది. మొబైల్ యాప్ సాయంతో లాక్, అన్‌లాక్ చేసుకునే వీలుంది. 10 రంగుల్లో లభ్యమవుతుంది.

మరిన్ని వాణిజ్య కథనాలు https://epaper.eenadu.net లో

చమురు దిద్దుబాటు!

కమొడిటీస్ ఈ వారం

బంగారం, వెండి

పసిడి అక్టోబరు కాంట్రాక్టు ఈవారం రూ.46,296 కంటే దిగువన కదలాడితే రూ.46,062; రూ.45,629 స్థాయుల వరకు పడిపోయే అవకాశం ఉంది. ఒకవేళ రూ.46,296 కంటే కిందకు రాకుంటే రూ.47,397 వరకు పెరగొచ్చు. ఎంసీఎక్స్ బులియన్ ఇండెక్స్ ఆగస్టు కాంట్రాక్టు ఈవారం రూ.13,894 కంటే కిందకు రాకుంటే రూ.14,135; రూ.14,264 వరకు వెళుతుందని అనుకోవచ్చు. వెండి సెప్టెంబరు కాంట్రాక్టు ఈవారం రూ.63,936 కంటే పైన కదలాడితే రూ.64,763, రూ.66,323 వరకు పెరిగేందుకు ఆస్కారం ఉంటుంది.

ప్రాథమిక లోహాలు

• ఎంసీఎక్స్ మెటల్‌డెక్స్ ఆగస్టు కాంట్రాక్టు ఈవారం రూ.15,970 ఎగువకు వెళ్లకుంటే కొంత దిద్దుబాటుకు ఆస్కారం ఉంటుంది. రాగి ఆగస్టు కాంట్రాక్టు ఈవారం రూ.745 ఎగువకు వెళ్తేనే మరింతగా రాణించేందుకు అవకాశం ఉంటుంది. లేకుంటే ప్రతికూల ధోరణిలోకి వెళ్తుంది. సీసం ఆగస్టు కాంట్రాక్టుకు ఈవారం రూ.184.50 వద్ద స్టాప్‌లాస్ పెట్టుకుని, రూ.181.35; రూ.183.35 సమీపంలో షార్ట్ సెల్ చేయొచ్చు. జింక్ ఆగస్టు కాంట్రాక్టు ఈవారం రూ.253.85 స్థాయిని నిలబెట్టుకోకపోతే మరింతగా అమ్మకాల ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంటుంది. అల్యూమినియం ఆగస్టు కాంట్రాక్టుకు ఈవారం రూ.204కి స్టాప్‌లాస్ సవరించుకుని లాంగ్ పొజిషన్లను అట్టే పెట్టుకోవచ్చు. నికెల్ ఆగస్టు కాంట్రాక్టు ఈవారం రూ.1,552 కంటే పైన చలించకుంటే.. కొంత కిందకు దిగి వచ్చేందుకు అవకాశం ఉంటుంది.

ఇంధన రంగం

• ముడి చమురు ఆగస్టు కాంట్రాక్టుకు ఈవారం రూ.5,358 వద్ద స్టాప్‌లాస్ పెట్టుకుని, రూ.5,217; రూ.5,287 దిగువన షార్ట్ సెల్ చేయొచ్చు. సహజవాయువు ఆగస్టు కాంట్రాక్టును ఈవారం రూ.299 దిగువన షార్ట్ సెల్ చేయడం మంచిదే. ముడి పామోలిన్ నూనె (సీపీఓ) ఆగస్టు కాంట్రాక్టును ఈవారం రూ.1,257 ఎగువన కొనుగోలు చేయడం మంచిదే.

వ్యవసాయ ఉత్పత్తులు

• పసుపు సెప్టెంబరు కాంట్రాక్టు ఈవారం రూ.7,354 కంటే దిగువకు రాకుంటే సానుకూల ధోరణి కొనసాగుతుందని భావించవచ్చు. అందువల్ల ప్రస్తుత లాంగ్ పొజిషన్లను ట్రేడర్లు అట్టే పెట్టుకోవడం మంచిదే.

• జీలకర్ర సెప్టెంబరు కాంట్రాక్టు ఈవారం రూ.13,178 కంటే దిగువన ట్రేడయితే మరింతగా పడిపోతుందని భావించవచ్చు.

• పత్తి ఏప్రిల్ 2022 కాంట్రాక్టు ఈవారం రూ.1,505 కంటే ఎగువన చలించకుంటే రూ.1,451; రూ.1,425 లక్ష్యాలతో ధర పెరిగినప్పుడల్లా కాంట్రాక్టును షార్ట్ సెల్ చేయవచ్చు.

– ఆర్‌ఎల్‌పీ కమొడిటీ అండ్ డెరివేటివ్స్

కోల్ ఇండియా రూ.17,000 కోట్ల పెట్టుబడులు

కోల్‌కతా: ఈ ఆర్థిక సంవత్సరంలో (2021-22) రూ.17,000 కోట్ల మూలధన వ్యయాల లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని, గత ఆర్థిక సంవత్సర పెట్టుబడులతో పోలిస్తే ఇది రూ.4,000 కోట్లు అదనమని కోల్ ఇండియా వెల్లడించింది. బొగ్గుకు పెరుగుతున్న గిరాకీ, ఇ-వేలం విక్రయాలతో నగదు ప్రవాహం మెరుగవుతుందని ఆశిస్తున్నామని తెలిపింది. హిందుస్థాన్ ఉర్వరాక్ అండ్ రసాయన్‌లో (హెచ్‌యూఆర్ఎల్), తాల్చేర్ ఫెర్టిలైజర్స్‌లో రూ.3,000 కోట్లు మూలధనం పెట్టనున్నామని పేర్కొంది. సంయుక్త కంపెనీ ద్వారా రైల్వే లైన్ నిర్మాణం కోసం రూ.1,000-1,500 కోట్లు వెచ్చిస్తామని వెల్లడించింది. 2020-21లో తొలుత అంచనా వేసిన రూ.10,000 కోట్ల పెట్టుబడి ప్రణాళికను తర్వాత రూ.13,115 కోట్లకు సవరించినట్లు తెలిపింది. కొవిడ్-19 ప్రభావిత ఆర్థిక వ్యవస్థ వృద్ధి కోసం ప్రభుత్వ రంగ సంస్థలు మూలధన వ్యయాల్ని పెంచాలని కేంద్రం సూచించిన నేపథ్యంలోనే కోల్ ఇండియా పెట్టుబడులు పెంచినట్లు తెలుస్తోంది.

రోడ్డుపై కూరగాయలు పోసి నిరసన తెలుపుతున్న రైతులు, వ్యాపారులు

ఆన్‌లైన్ కూరగాయల వ్యాపారంపై ఆందోళన

• హిందూపురంలో రైతుల బైఠాయింపు

హిందూపురం,న్యూస్‌టుడే: ఆన్‌లైన్‌లో జరుగుతున్న కూరగాయల వ్యాపారాన్ని కట్టడి చేయాలని అనంతపురం జిల్లా హిందూపురంలో రైతులు, కూరగాయల వ్యాపారులు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని ఎంజీఎం మైదానం నుంచి ప్రదర్శన నిర్వహించారు. అంబేడ్కర్ కూడలిలో కూరగాయలు పారబోసి రోడ్డుపై బైఠాయించారు. హిందూపురంలో పండ్లు, కూరగాయల వ్యాపారాలు చేసుకునే వారు 5వేల మంది వరకు ఉన్నారని, కొందరు ఆన్‌లైన్ వ్యాపారం చేయడంవల్ల వీరందరికీ ఉపాధి లేకపోవడమే కాకుండా కూరగాయలు పండించే రైతులపై తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. గంటకుపైగా వారు రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పట్టణ సీఐలు బాల మద్దిలేటి, తహసీల్దార్ శ్రీనివాసులు వచ్చి నిరసనకారులకు నచ్చజెప్పారు. ఆన్‌లైన్‌లో వ్యాపారం చేసే వారితో ఫోన్‌లో మాట్లాడారు. సోమవారం అందరితో సమావేశమై న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు, వ్యాపారులు శాంతించారు.

జేపీ పవర్ ఫిర్యాదుపై ఏం తేల్చారు?

• ఇసుక సబ్‌లీజుల వ్యవహారంలో మంత్రి వెలంపల్లి దోపిడీ
• తెదేపా అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం ఆరోపణ

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో జయప్రకాశ్ పవర్ వెంచర్స్ అనే సంస్థను అడ్డం పెట్టుకుని.. ముఖ్యమంత్రి, మంత్రులు ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని తెదేపా అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం ధ్వజమెత్తారు. 'ఇసుక సబ్‌లీజుల పేరుతో మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ వందల కోట్ల కుంభకోణానికి తెరలేపారు. దీనికి సంబంధించిన వ్యవహారంపై ఆ సంస్థ ఫైనాన్స్ మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేసి రెండున్నర నెలలవుతోంది. ఇందులో ఎంత మందిని అరెస్టు చేసి విచారించారు? ఏం తేల్చారు? డీజీపీ గౌతమ్ సవాంగ్, సీఐడీ చీఫ్ సునీల్ కుమార్‌కు తెలుసా? లేదా?' అని ఆయన ప్రశ్నించారు. ఇసుక కోసం అర్ధరాత్రి నదిలోకి లారీలు వెళ్లడం ఏమిటి? 150 లారీలు అక్కడ చిక్కుకుపోవడమేమిటి? దీన్ని బట్టే ఇసుక దోపిడీ ఏ స్థాయిలో జరుగుతోందో ప్రజలు అర్థం చేసుకోవాలి' అని ఆయన వ్యాఖ్యానించారు. మంగళగిరిలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ ఇసుక మాఫియాలో వందల కోట్ల రూపాయలు దోచేసి తాడేపల్లి ప్యాలెస్‌కు లెక్కలు చెప్పకపోవడంతోనే ఎఫ్ఐఆర్ నమోదయ్యే పరిస్థితి వచ్చింది. జేపీ పవర్ వెంచర్స్ చేసిన ఫిర్యాదుపై మంత్రి వెలంపల్లి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సమాధానం చెప్పాలి' అని పట్టాభి డిమాండు చేశారు.

తెలియకుండానే జరుగుతుందా?

జయప్రకాశ్ పవర్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫైనాన్స్ మేనేజర్ విశ్వనాథన్ సతీశ్ జూన్ 3న భవానీపురం పోలీస్‌స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదుకు సంబంధించిన వివరాలనూ పట్టాభి వెల్లడించారు. 'కొందరు వ్యక్తులు జయప్రకాశ్ పవర్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరు వాడుకుంటూ.. ఇసుక రీచ్‌లను సబ్ లీజులకు ఇస్తామని చెబుతూ తిరుగుతున్నారు. దీనిపై విజయవాడ పంట కాలువ రోడ్డులోని మైలురాయి సెంటర్, గొల్లపూడిలోని ఒక గృహానికి వెళ్లగా.. అక్కడ కొప్పురావూరు ప్రవీణ్ కుమార్, మల్లంపాటి శ్రీనివాసరావు, ముక్కోల్లు నాగ మల్లేశ్వరరావు తాము సుధాకర్ ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన వ్యక్తులుగా పరిచయం చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక రేవుల సబ్‌లీజుల్ని జేపీ పవర్ వెంచర్స్ తమ కంపెనీకి ఇచ్చినట్లు చెప్పారు. దీనికి ఆధారంగా రెండు ఫోర్జరీ పత్రాలను చూపారు. సబ్ లీజులు ఇవ్వడానికి నేలపు తిరుమల రెడ్డి, వెల్లంపల్లి రమునరసింహారావులను సుధాకర్. ఇన్‌ఫ్రా ప్రతినిధి సురేంద్రనాథ్ అనే వ్యక్తి నియమించినట్లు చెప్పారని విశ్వనాథన్ సతీశ్ ఫిర్యాదు చేశారు. తర్వాత రోజు దీనిపై ఎఫ్ఐఆర్ (295/2021) నమోదైంది...' అని పట్టాభి వివరించారు. 'ఆ ఫిర్యాదులో పేర్కొన్న వారిలో కొప్పురావూరి ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి మంత్రి వెలంపల్లికి చెందిన సంస్థలో మేనేజర్. మల్లంపాటి శ్రీనివాసరావు మంత్రికి అత్యంత సన్నిహితుడు. సురేంద్రనాథ్ అనే వ్యక్తి ముఖ్యమంత్రి జగన్‌కు అత్యంత సన్నిహితుడైన మాదిరెడ్డి ప్రతాప్ బంధువు. వెలంపల్లి రఘు నరసింహారావు మంత్రికి స్వయానా సోదరుడే. ఆయనకు తెలియకుండానే సోదరుడు, అనుచర గణం ఇవన్నీ చేశారంటే నమ్మేదెలా? ఇది వెలంపల్లికి సంబంధించిన ఒక భాగం మాత్రమే.. రెండో భాగం కూడా ఉంది' అని ఆయన ఆరోపించారు.

ఫిర్యాదును చెత్తబుట్టలో వేస్తారా?

తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చే ఆదేశాలతోనే.. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఇసుక దోపిడీ జరుగుతోందని పట్టాభి పేర్కొన్నారు. 'దోపిడీలో ఏ జిల్లా నుంచి ఎవరెవరు, ఎంతెంత దోచుకుంటున్నారు? తమకు ఎంత వస్తోందని పెద్దలు లెక్కలేస్తారు. వాటిలో తేడాలతోనే వ్యవహారమంతా బయటకొచ్చింది. ఇందులో మంత్రి వెలంపల్లి వద్ద ఉన్న కోట్ల రూపాయలకు సంబంధించిన వ్యవహారంలో భాగంగానే ఈ తంతు అంతా బయటపడింది. విశ్వనాథన్ సతీశ్ ఫిర్యాదును అడ్డం పెట్టుకుని లెక్కలు సరిచేసే పనిలో నిమగ్నమయ్యారు' అని ఆయన పేర్కొన్నారు. 'జేపీ పవర్ వెంచర్స్ వాళ్లు మంత్రి సోదరుడిపై ఫిర్యాదు చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? తాడేపల్లి ప్యాలెస్ లెక్కలు తేలాక.. ఫిర్యాదును చెత్తబుట్టలో పడేస్తారా? ఇందులో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో.. సజ్జల చెప్పాలి' పట్టాభి డిమాండు చేశారు.

వివేకా కేసులో ఉపాధ్యాయురాలిని విచారించిన సీబీఐ

కడప నేరవార్తలు, పులివెందుల, న్యూస్‌టుడే: మాజీ మంత్రి వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి పులివెందులవాసి ఉదయ్‌కుమార్‌రెడ్డి ఇంటి సమీపంలో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వసుంధరను సీబీఐ అధికారులు పులివెందులలో విచారించారు. ఆమెతోపాటు వివేకా మాజీ డ్రైవర్ దస్తగిరి, ఆయన భార్య షబానా, చెప్పుల దుకాణం యజమాని మున్నా, అతడికి చెప్పులు సరఫరా చేసే మహబూబ్ బాషాను ప్రశ్నించారు. మరో మహిళనూ విచారించినట్లు తెలిసింది. కడప కేంద్ర కారాగారంలోని అతిథి గృహంలోనూ సీబీఐ విచారణ కొనసాగింది. వివేకానందరెడ్డి పొలం పనులు చూసుకునే జగదీశ్వరరెడ్డి, అతని సోదరుడు ఉమాశంకర్‌రెడ్డి, సునీల్ కుమార్ యాదవ్ బంధువు భరత్ కుమార్ యాదవ్, పులివెందులలోని రాజారెడ్డి ఆసుపత్రిలో పనిచేస్తున్న డ్రైవర్ రసూల్, సిబ్బంది ముస్నీసాను అధికారులు విచారించారు.

21 వరకు కర్ఫ్యూ పొడిగింపు

ఈనాడు డిజిటల్, అమరావతి: రాష్ట్రంలో రాత్రి పూట కర్ఫ్యూను ఈ నెల 21వ తేదీ వరకూ పొడిగిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకూ కర్ఫ్యూ అమల్లో ఉంటుందని అందులో స్పష్టం చేసింది. కరోనా కేసుల దృష్ట్యా కర్ఫ్యూను పొడిగిస్తున్నట్లు పేర్కొంది.

1,506 కరోనా కేసులు

రాష్ట్రంలో 1,506 కొవిడ్ కేసులు నమోదయ్యాయి. శనివారం ఉదయం 9 గంటల నుంచి ఆదివారం ఉదయం 9 గంటల వరకు 65,500 నమూనాలను పరీక్షించగా.. 2.29 శాతం పాజిటివిటీ రేటు నమోదైంది. మరో 16 మంది మరణించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17,865 యాక్టివ్ కేసులున్నాయి.

బిడ్డల్ని చంపి... తల్లి ఆత్మహత్య

• దంపతుల మధ్య వివాదం... క్షణికావేశంలో ఘాతుకం
• గుంటూరు జిల్లాలో ఘటన

మానస, షర్మిల, జ్యోతిర్మయి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: చూడచక్కని బుజ్జాయిలు... అల్లారుముద్దుగా పెంచుకుంటున్నారా అమ్మానాన్నలు... అంతలోనే కుటుంబంలో చిన్న గొడవ... చిన్నారులకు చిన్న గాయమైనా తల్లడిల్లిపోయే ఆ తల్లి... క్షణికావేశంలో వారిని చంపి... తానూ తనువు చాలించారు. హృదయ విదారకమైన ఈ ఘటన గుంటూరు జిల్లా పిడుగురాళ్లలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పిడుగురాళ్లకు చెందిన బండారు శ్రావణ్ కుమార్‌కు, విజయవాడకు చెందిన మానసతో (30) ఏడేళ్ల క్రితం వివాహమైంది. వారికి షర్మిల (3), జ్యోతిర్మయి (2) సంతానం. శ్రావణ్ కుమార్ సెంట్రింగ్ సామగ్రి అద్దెకిస్తూ, ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల మానస తల్లిదండ్రులు తిరుపతి వెళ్తూ అల్లుడు, కుమార్తెనూ రావాలని కోరారు. ఈ విషయాన్ని మానస రెండు రోజుల క్రితం భర్తకు చెప్పారు. తాను రానని, పిల్లలు నువ్వు వెళ్లాలని ఆయన చెప్పడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. శనివారం మధ్యాహ్నం శ్రావణ్ కుమార్ భోజనం చేసేందుకు ఇంటికి వచ్చారు. ఆ సమయంలో పిల్లలను భర్త దగ్గరకు వెళ్లకుండా మానస అడ్డుకున్నారు. దీంతో శ్రావణ్ కుమార్ భోజనం చేయకుండా బయటకెళ్లారు. రాత్రి ఇంటి కొచ్చి గదిలో పడుకుని నిద్రపోయారు. మనస్తాపానికి గురైన మానస అర్ధరాత్రి దాటాక పిల్లల గొంతులకు వస్త్రం బిగించి హతమార్చి, తానూ ఫ్యానుకు ఉరేసుకున్నారు. తెల్లవారుజామున శ్రావణ్ కుమార్ లేచి గది తలుపు తీసేందుకు ప్రయత్నించినా రాలేదు. చివరకు తలుపు బోల్టులు తీసి బయటకు వచ్చి చూడగా మానస ఫ్యానుకు వేలాడుతూ కనిపించారు. పై అంతస్తులో ఉన్న తల్లిదండ్రులు, సోదరులను పిలవడంతో వారొచ్చి మృతదేహాన్ని కిందకు దించారు. పక్కనే మంచంపై పిల్లలిద్దరూ చనిపోయి ఉండటంతో గుండెలవిసేలా రోదించారు. మానస తండ్రి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాలను గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శ్రావణ్ కుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

కృష్ణా నదిలో ప్రారంభమవుతున్న విహారయాత్రలు

ఈనాడు, హైదరాబాద్: కొవిడ్ నేపథ్యంలో నిలిచిపోయిన జలయాత్రలు త్వరలో ప్రారంభం కానున్నాయి. సోమశిల ప్రాజెక్టు-శ్రీశైలం, నాగార్జునసాగర్-శ్రీశైలం మధ్య నీటి అలలపై ప్రయాణించే పర్యాటక ప్యాకేజీల్ని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ శనివారం నుంచి పునరుద్ధరిస్తోంది. కృష్ణా నదిలో నీటి మట్టం లాంచీలు ప్రయాణించేందుకు అనువుగా ఉండటంతో ఈ యాత్రలను ప్రారంభించారు. ఈ యాత్రలు ప్రతి శనివారం ఉంటాయి.

హైదరాబాద్-శ్రీశైలం-సోమశిల: ఉదయం 7.30కి హైదరాబాద్ నుంచి సోమశిలకు బస్సులో తీసుకెళతారు. అక్కడి ఆలయంలో దర్శనం. తర్వాత సోమశిల నుంచి శ్రీశైలానికి లాంచీలో ప్రయాణం. మధ్యాహ్న భోజనం ప్రయాణంలోనే. రాత్రి బస శ్రీశైలంలో. ఉదయం అల్పాహారం, శ్రీశైలం ఆలయంలో దర్శనం తర్వాత అక్కడి నుంచి హైదరాబాద్‌కు రోడ్డుమార్గంలో ప్రయాణం. ఇది రెండురోజుల ప్యాకేజీ. ధర ఒక్కరికి రూ.3,999.

హైదరాబాద్-శ్రీశైలం-నాగార్జునసాగర్: ఇది రోడ్ కమ్ రివర్ క్రూయిజ్ టూర్. ఉదయం 7 గంటలకు హైదరాబాద్ నుంచి శ్రీశైలం రోడ్డుమార్గంలో పయనం. రాత్రి శ్రీశైలం/ఈగలపెంటలో బస. రెండో రోజు శ్రీశైలం నుంచి సాగర్‌కు లాంచీలో ప్రయాణం. ఈ ప్యాకేజీ ధర ఒక్కరికి రూ.3,999.